క్లుప్తంగా

నేడు విశ్వకర్మ జయంతి



మాగనూర్: స్థానిక కాళికామాత ఆలయంలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండలాల విశ్వకర్మ అధ్యక్షులు మోనేష్‌చారి, కృష్ణయ్యచారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాళికాదేవి ఆలయం నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పల్లకీ సేవ ఉంటుందన్నారు. అనంతరం కాళికాదేవి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి సమస్త విశ్వబ్రాహ్మణ, హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు రాఘవేంద్రచారి, బ్రహ్మానందం, కాళప్ప, వెంకటేష్, విజయ్, దేవేంద్రప్ప, మోహన్‌కుమార్, బన్నప్ప,ఆనంద్, మాగనూర్ వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతు



మాగనూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మాగనూర్ పెద్దవాగు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ తెగిపోవడంతో పది రోజులుగా ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండలాల్లోని సుమారుగా 12 గ్రామాలకు పైగా తాగునీరు నిలిచిపోయింది. అయితే ఉధృతంగా ప్రవహిస్తున్న వరద కారణంగా పైపులైన్ మరమ్మతులకు అటంకం కలిగింది. రెండు రోజులుగా వాగులో నీరు తగ్గడంతో సోమవారం పైపులైన్‌కు మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వాగులో పైపులైన్‌ను శాశ్వతంగా పైనుంచి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మాగనూర్ ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

మాగనూర్: మాగనూర్ మండలం నూతన ప్రెస్‌క్లబ్‌ను సోమవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు సీనియర్ పాత్రికేయుడు ప్రహ్లాద్‌రెడ్డి అన్నారు. మాగనూర్ మండల నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా అంజనేయులు (సూర్య), గౌరవ అధ్యక్షుడుగా ప్రహ్లాద్ రెడ్డి (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా మధుసూదన్ (వార్త), సురేష్ (ఆంధ్రప్రభ), ప్రధానకార్యదర్శిగా రాము (నమస్తే తెలంగాణ), సహయకార్యదర్శిగా రమేష్‌గౌడ్, కోశాధికారిగా కతలప్ప (వెలుగు), కార్యదర్శులుగా వి.రాజు(సాక్షి), శేఖర్‌గౌడ్ (మన తెలంగాణ), అశోక్‌కుమార్(నవ తెలంగాణ) ను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ.. విలేకర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా మండలంలోని అర్హులైన విలేకర్లకు ప్లాట్లు ఇవ్వాలని కోరారు.

రహదారికి మరమ్మతు చేయండి



నర్వ: మండలంలోని యాంకి గ్రామం నుంచి పెద్దకడ్మూర్ వరకు ఉన్న బీటీ రహదారి పూర్తిగా గుంతలమయం అయి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో నీరు చేరి ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. నిత్యం మండల కేంద్రం నుంచి గద్వాల వెళ్లేందుకు ఈ రహదారే దిక్కని, ప్రయాణం చేస్తూ నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోయారు. కనీసం బైక్‌లు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రహదారిని కనీసం మరమ్మతులైన చేపట్టేందుకు పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

దేవరకద్ర రూరల్: ఇళ్ల స్థలాల విషయంలో తమకు న్యాయం చేయాలని కౌకుంట్ల గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984లో అప్పటి ప్రభుత్వం కౌకుంట్లలో సర్వేనంబర్ 435, 436లో 15–84 ఎకరాల భూమిని సేకరించి అందులో 206 మందికి స్థలాలను కేటాయించారన్నారు. కాగా కేటాయింపులు సరిగ్గా జరగలేదని స్థల యజమానులు హైకోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని దౌర్జన్యంగా స్థలం నుంచి బయటకి పంపించారని అన్నారు. న్యాయం కోసం తమ దగ్గర ఉన్న ఆధారాలతో కోర్టును ఆశ్రయించామని పేర్కొన్నారు. తమరు కూడా స్పందించి న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.



మక్తల్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ..



అప్పిరెడ్డిపల్లిలో..



కున్సిలో..



నారాయణపేటలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు.

గంగమ్మ ఒడికి గణనాథులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా వివిధ మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు తొమ్మిదిరోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం నుంచి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

– నారాయణపేట మండలంలోని కోటకొండ, జాజాపూర్, అప్పిరెడ్డిపల్లి, శ్యాసన్‌పల్లి, బండగొండ, బైరంకొండ, జలాల్‌పూర్ తదితర గ్రామాల్లో లంబోదరులను ప్రత్యేక వాహనంలో విశిష్ట అలంకరణలతో శోభాయాత్ర నిర్వహించారు.

– నారాయణపేట పట్టణంలోని శ్రీహంసవాహిని, శ్రీసరస్వతి శిశుమందిర్, శ్రీసాయి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులను సోమవారం సాయంత్రం కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.



మక్తల్ కేశవనగర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

– నారాయణపేట మండలంలోని సింగారంలో చౌడేశ్వరీ ఆలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద పూజలందుకున్న లడ్డును రూ.4,100లకు మహ్మద్ సమీర్ వేలంలో కైవసం చేసుకున్నారు.

– మక్తల్ పట్టణంలోని 3వ వార్డులో కేశవనగర్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడికి మక్తల్ ఎమ్మెలే వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ ప్రత్యేక పూజలు చేశారు. సుగురేశ్వర కాలనీలో వినాయకుడికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

– నర్వ మండల కేంద్రంతో పాటు కల్వాల్, పాథర్చేడ్, పెద్దకడ్మూర్, బెక్కర్‌పల్లి, రాయికోడ్, యాంకి, సీపూర్‌లో గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– మద్దూరు మండలంలోని గణనాథుల నిమజ్జనోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భూనీడ్‌లో తిరుమలదేవుడి వద్ద, పాతబస్టాండ్ అంజనేయస్వామి, కాపుగేరి, అమర్‌గడ్డ, ఈడ్గి, జాంద్రగేరి, మేట్లగేరి, దర్జీ గేరి, కిందిగేరి, కొత్తబస్టాండ్, మెట్లగేరి, భవానీయూత్, భగత్‌సింగ్, శివాలయం తదితర వీధుల్లో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద లడ్డు వేలం పాటలు నిర్వహించారు.

– కృష్ణా మండలంలోని కున్సిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం చేశారు.

– ధన్వాడ మండల కేంద్రంలో 10 రోజుల పాటు పూజలు అందుకున్న గణపయ్యను సోమవారం నిమజ్జనానికి తరలించారు. శ్రీబాలంజనేయస్వామి ఆలయం అన్న ప్రసాదం వితరణ చేశారు. మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని భజనలు, చెక్క భజన, కోలాటంతో పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించి, నిమజ్జనం చేశారు.

– దామరగిద్ద మండల కేంద్రంలో వినాయక నిమజ్జనాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పద్మశ్రీ అందుకున్న మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్ప రాష్ట్రపతితో అవార్డును అందుకుంటున్న దృశ్యాన్ని ప్రదర్శించారు.



పెద్దకడ్మూర్‌లో..



దామరగిద్దలో..



ధన్వాడలో చెక్క భజనలు చేస్తున్న రజక సంఘం సభ్యులు



మద్దూరు నీలకంఠస్వామి ఆలయం వద్ద..



సమీర్‌కు లడ్డు అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



రామాయణ ఘట్ట సన్నివేశం



నారాయణపేటలో మట్టి విగ్రహం



జలాల్‌పూర్‌లో..



ఊట్కూర్‌లో..

విజయోత్సవ సభను విజయంతం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

మరికల్: ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను విజయంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి, జిల్లా అధ్యక్షుడు ఎలుక బాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని ఉందేకోడ్‌లో సభకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి న్యాయం జరిగిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ ఈ నెల 21వ తేదీన ఉదయం 11:30 గంటలకు మరికల్ మండల కేంద్రంలోని సూర్యచంద్ర కన్వెన్షన్‌హాల్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు సిరిసనోల్ల బాల్‌రాజు మాదిగ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట అధ్యక్షుడు బాలరాజు, కృష్ణయ్య, బాలకృష్ణ, నర్సిములు, శివకుమార్, మాసన్న, కురుమన్న, సీమ శివకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మరికల్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మరికల్: కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఇందిరాగాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూర్యమోహన్, వీరన్న, హరీష్, రామకృష్ణ, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి, అంజనేయులు, అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఘు, చిన్నయ్య పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్‌లో నారాయణపేట డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిష్టాపూర్‌లో ఆంజనేయస్వామి ఆలయం వద్ద పార్టీ నాయకులు, గ్రామస్తులు కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో రహీం, నారాయణ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని కంసాన్‌పల్లిలో కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు మంగు శ్రీనివాస్ సమక్షంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 25 మంది యువ నాయకులు రక్తదానం చేసి శివకుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి సమక్షంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కాన్‌కుర్తిలో మాజీ ఎంపీటీసీ బస్వరాజ్ సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మొగుల్‌మడ్క తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు ఈదప్ప, పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, రఘు హన్మంతు, లక్ష్మణ్, అంజప్ప, శరత్, రఘు, ఖాజా, వెంకట్రామరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కంసాన్‌పల్లిలో రక్తదానం చేస్తున్న యువకులు

ధన్వాడ: మండలంలోని యంనోనిపల్లిలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. శివకుమార్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని అంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాశీనాథ్‌రెడ్డి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

ప్రవక్త జీవితం శాంతి సందేశం



మద్దూరు: మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మద్దూరులోని జామా మజీద్, అల్‌జుబేదా మజీద్, భూనీడ్, రెనివట్ల, దోరేపల్లి, దమ్‌గాన్‌పూర్, పల్లెర్ల, ఖాజీపూర్, నిడ్జింతలో ముస్లింలు ఆదివారం రాత్రి జాగరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమాంలు మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను వివరించారు. అనంతరం ఖురాన్ పఠనం చేశారు.



అమరచింతలో..

ఆత్మకూర్: ముస్లింల ఆరాధ్య దైవం మొహ్మద్ రసూలల్లాహ్ సల్లలాహు వలైవసల్లం (ప్రవక్త) జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు మజీద్‌ల్లో జాగారం చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రవక్త మానవాళి కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ప్రపంచ శాంతికోసం ప్రార్ధనలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముస్లింలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపారు.



ఆత్మకూర్‌లో..

మదనాపురం: మండల కేంద్రంలో సోమవారం మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని ముస్లింలు మజీద్‌లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ చాంద్‌పాషా, గౌసుద్దీన్, సుల్తాన్, రఫీక్, అమీర్, షానవాజ్, ఖాజా ఇసాక్, రహీం, లియాఖత్, ఖాజా, అక్బర్ తదితరరులు పాల్గొన్నారు.

అమరచింత: మిలాద్–ఉన్–నబీ పర్వదినం సందర్భంగా నబీ రసూల్ మజీద్‌లో ఉర్సును మూడు రోజుల పాటు నిర్వహించారు. సోమవారం మజీదులో భద్రపరిచిన మహ్మద్ ప్రవక్తకు చెందిన కేశాలను ఆసర్ ముబారక్ కార్యక్రమం ద్వారా భక్తుల దర్శనార్థం ఉంచారు. కార్యక్రమంలో ముర్షద్ మైనోద్దీన్, ఇబ్రహీం, గని, సమీ తదితరులు పాల్గొన్నారు.